ఘనంగా బొడ్రాయి వేడుకలు

బొడ్రాయికి పాలాభిషేకం చేస్తున్న సుధారాణి

గిర్మాజీపేట, డిసెంబర్ 19 : రామన్నపేట, పాపయ్యపేట బొడ్రాయి 6వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. మేయర్ గుండు సుధారాణి-ప్రభాకర్ దంపతులు పాల్గొని భూలక్ష్మి, శ్రీలక్ష్మి, పోతరాజు సహిత బొడ్రాయి(గ్రామదేవత)కి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. స్థానికులు శ్రీరాముల సురేశ్, సదాంత్, నరేందర్, రాజు, కుమారస్వామి, చందు, రాచర్ల రాము, రుద్ర శ్రీను, రాజయ్య పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు శుభాకాంక్షలు

కరీమాబాద్, డిసెంబర్ 19: రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేడల జనార్దన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బొకే అందించి, శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి సుమన్, విలాసాగరం కృష్ణ పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, డిసెంబర్ 19 : భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్, మగ్గం వర్క్‌పై 30 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులు హసన్‌పర్తిలోని సంస్కృతీ విహార్ టీటీడీసీలో ఈ నెల 25లోగా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు 26 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9704056522, 9849307873 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు

పరకాల, డిసెంబర్ 19 : జనవరి 1 నుంచి 15వరకు అయోధ్య రాముని అక్షింతులను ఇంటింటికీ అందించనున్నట్లు శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పరకాల ప్రముఖ్ కొడకండ్ల శ్రీకాంత్, గండ్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అయోధ్య శ్రీరామచంద్రుడి అక్షింతలు పరకాలకు చేరుకోగా వ్యవసాయ మార్కెట్ నుంచి భవానీ కుంకుమేశ్వర ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో భద్రపరిచి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాటిక మహేందర్, శేషు, రమేశ్, గిరిప్రసాద్, సునీల్, సతీశ్, జగదీశ్, రఘు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపికలు

పరుగుపందెంలో పాల్గొన్న అథ్లెట్లు..(ఇన్‌సెట్‌లో) షాట్‌పుట్ విసురుతున్న క్రీడాకారుడు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19: హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో అథ్లెటిక్స్ ఎంపికలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. వరంగల్, హనుమకొండ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్స్, అండర్-14, 16 వారికి పోటీలు నిర్వహించారు. 8 సంవత్సరాల వారికి 50 మీటర్స్, 300 మీటర్స్ స్టాండింగ్ లాంగ్‌జంప్, 10 సంవత్సరాల వారికి 100, 300 మీటర్స్ లాంగ్‌జంప్, 12 సంవత్సరాల వారికి 100, 400, 600 లాంగ్‌జంప్, అండర్-14 వారికి 60 మీటర్స్ లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌బ్యాక్‌త్రో, 600 మీటర్స్ జావెలిన్, అండర్-16 వారికి 60, 600 మీటర్స్ హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో ఈవెంట్స్ నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారు జనవరి 7న ఖమ్మంలో జరిగే సబ్‌జూనియర్ స్టేట్‌మీట్‌లో పాల్గొంటారని, అండర్-14,16 విభాగంలో గెలుపొందిన వారు ఫిబ్రవరిలో గుజరాత్‌లో జరిగే నేషనల్స్‌లో పాల్గొంటారని అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి తెలిపారు.

తాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి

వరంగల్ : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నయ్యే సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కుడా కార్యాలయంలో ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్‌ల వారీగా ఉన్న డబుల్ నల్లా కనెక్షన్లను గుర్తించాలని ఆదేశించారు. బల్దియా ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సమాయత్తం కావాలన్నారు. సమావేశంలో స్పెషల్ కన్సల్టెంట్ రవి, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు

పెండింగ్ పనులను చేపట్టాలి

ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిలిచినపోయిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ తూర్పు నియోజవర్గ కార్పొరేటర్లు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కోడ్‌కు ముందు టెండర్లు పిలిచారు. కోడ్ ముగిసి 15 రోజులు కావాస్తున్నా ఇప్పటి వరకు టెండర్లు తెరువలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్లు మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, కావేటి కవిత, ఓని భాస్కర్, బస్వరాజ్ శ్రీమాన్‌శిరీష, పల్లం పద్మ, ముస్కమల్ల అరుణ, బస్వరాజ్ కుమారస్వామి ఉన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని

వరంగల్, డిసెంబర్ 19 : వరంగల్ పశ్చిమ నియోజవర్గంతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కుడా కార్యాలయంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి కుడా, మున్సిపల్, స్మార్ట్ సిటీ పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళోజీ కళాక్షేత్రం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భద్రకాళీ ఆలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పారంభించాలని ఆదేశించారు. కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, కార్యదర్శి మురళీధర్‌రావు, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్డీవో రమేశ్, స్మార్ట్‌సిటీ పీఎంవో ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయిని..

హనుమకొండ/కాజీపేట : నగరంలోని 51వ డివిజన్ శ్రీశాంతినగర్‌లోని జెరూసలేం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ఐజాక్, కాజీపేట పట్టణం 61వ డివిజన్ వెంకటాద్రినగర్‌లోని కార్మెల్ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలి

హనుమకొండ చౌరస్తా : రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందజేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కోరారు. మంగళవారం నయీంనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. డీలర్ల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.

ప్రజాతీర్పును శిరసా వహించాలి

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

న్యూశాయంపేట, డిసెంబర్ 19 : ప్రజా తీర్పును శిరసా వహించాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం హంటర్‌రోడ్డులోని అరూరి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ 1వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, ప్యాక్స్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, కుమార్ యాదవ్, నాగరాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పైడిపల్లిలో క్రిస్మస్ వేడుకలు

కాశీబుగ్గ, డిసెంబర్ 19: గ్రేటర్ 3వ డివిజన్ పైడిపల్లిలో గెస్తమనే ప్రార్థన మందిరంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 5వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ జన్ను షీభారాణీ అనిల్, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు జడ్సన్ అబ్రహం, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్, పాస్టర్లు అశోక్‌పాల్, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులు జన్ను ఇర్మియా, ఇసంపెల్లి సుదర్శన్, కోశాధికారి కొండపాక పీటర్, జన్ను ప్రభాకర్, మార్క్ సాలెంకుమార్, కరుణాకర్, డేవిడ్, తిమోతి, రమేశ్‌పాల్, శ్రీనివాస్, స్టీవెన్, సతీశ్, రవి పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
బుధరావ్‌పేట్ బ్రాంచ్, వరంగల్ జిల్లా,
రీజనల్ ఆఫీస్: హన్మకొండ, వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, బుధరావ్‌పేట్ బ్రాంచ్, వరంగల్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన హామీదారులతోసహా రుణగ్రహీత: శ్రీమతి బానోత్ రజిత, భర్త నరసింహ మరియు హామీదారు: శ్రీ బానోత్ నరసింహ, తండ్రి వీరన్న, నివాసం: ఇం.నం. 9-62, ఐనపల్లి, బుధరావ్‌పేట్, వరంగల్ సిటీ వారికి **03-10-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **03-10-2023** నాటికి **రూ. 2,20,103.15 పై (రెండు లక్షల ఇరవై వేల నూట మూడు రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** మరియు 04-10-2023 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **14 డిసెంబర్ 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **03-10-2023**నాటికి **రూ. 2,20,103.15 పై (రెండు లక్షల ఇరవై వేల నూట మూడు రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, బుధరావ్‌పేట్ బ్రాంచ్, వరంగల్** చార్జీకు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ
SRO వరంగల్ జిల్లా పరిధిలో బానోత్ రజిత పేరున ఉండి వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, బుధరావ్‌పేట్ గ్రామం వద్దగల 213 చ.గజాల విస్తీర్ణం వార్డ్ నం.9లో గల నం. 9-62 కలిగిన నివాస ఆస్తి కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** తాళ్ళపల్లి కుమార్ ఇల్లు, **పడమర:** గుగులోత్ భద్రు ఇల్లు, **ఉత్తరం:** 100 అ. PWD రోడ్ R & D (నర్సంపేట్ నుండి మహబూబాబాద్), **దక్షిణం:** గుగులోత్ లచిరామ్ భూమి.
తేది: 14-12-2023 సం/-
ప్రదేశం: వరంగల్ **అభీకృత అధికారి/ చీఫ్ మేనేజర్,**
A/c No: 73103875816 **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.**

మునిర్వేశ్‌రెడ్డికి ఆర్థిక సాయం అందిస్తున్న కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య

పేద విద్యార్థికి కడియం ఫౌండేషన్ చేయూత

వేలేరు, డిసెంబర్ 19 : పేద విద్యార్థి ఉన్నత చదువులకు కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య చేయూతనందించారు. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన మునిర్వేశ్‌రెడ్డి ఉన్నత చదువు కోసం సర్పంచ్ గోదల రాజిరెడ్డి ఆధ్వర్యంలో రూ.25వేల నగదు అందించారు.

ప్రజావేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ప్రజలకు మేలు జరిగేలా చూడాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, డిసెంబర్ 19 : ప్రభుత్వం చేపట్టిన పనులు, కార్యక్రమాలు ప్రజలకు మేలు జరిగేలా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ సూచించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో మంగళవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అధ్యక్షతన ఉపాధిహామీ 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, డీఆర్‌డీవో మిట్టపల్లి సంపత్‌రావు, అడిషనల్ డీఆర్‌డీవో వసుమతి, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఏపీవో దొణికెల కుమార్‌గౌడ్, ఏపీఎం కిరణ్‌కుమార్, పీఆర్ ఏఈ శ్రీప్రియ, వెటర్నరీ వైద్యులు వీరగోని శృతి, సోమశేఖర్, మండల నాయకులు జాటోత్ హామ్యానాయక్, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, నంగునూరి అశోక్‌కుమార్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దొంతికి జ్ఞాపిక అందజేస్తున్న రవికుమార్

ఎమ్మెల్యే దొంతికి సన్మానం

నర్సంపేట/నర్సంపేట రూరల్, డిసెంబర్ 19: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ చంద్రయ్యపల్లి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందించి శాలువాలతో సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, ఓబీసీ మండల అధ్యక్షుడు భాషబోయిన శ్రీను, గ్రామ గౌరవ అధ్యక్షుడు ఏడెల్లి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ భాషబోయిన రవి, గ్రామ పెద్దలు వరంగంటి ప్రవీణ్‌రెడ్డి, పెద్ది మహిపాల్‌రెడ్డి, పాపయ్య, కోటి, ప్రభాకర్, ఎగ్గే రమేశ్‌యాదవ్, ప్రశాంత్, మొగిళి, శ్రీను, స్వామి, రాజిరెడ్డి, భిక్షపతి, రాములు,రవి, సాంబయ్య ఉన్నారు. కాగా, నర్సంపేట పట్టణంలోని లీడ్ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌ను కట్ చేశారు. జాగృతి విద్యానికేతన్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, వేముల సాంబయ్య గౌడ్, అయూబ్‌ఖాన్, ముస్తఫా, గ్రంథాలయ నిర్వాహకులు శోభారాణి, సమత ఉన్నారు.

సాగునీటి సరఫరాకు ప్లాన్ చేయండి

- నీటి పారుదలశాఖ అధికారులను ఆదేశించిన జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి
- జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు..
- హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును సన్మానిస్తున్న గండ్ర జ్యోతి

వరంగల్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): జిల్లాలో యాసంగి పంటలకు సాగునీటి సరఫరా కోసం ప్రణాళిక రూపొందించాలని జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన 1, 2, 4, 7, జడ్పీ వైస్ చైర్మన్ ఏ శ్రీనివాస్ అధ్యక్షతన 3, పర్వతగిరి జడ్పీటీసీ బీ సింగులాల్ అధ్యక్షతన 6వ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. ఐదో స్థాయీ సంఘ సమావేశం వాయిదా పడింది. 4వ స్థాయీ సంఘ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఎమ్మెల్యేగా తొలిసారి హాజరైన ఆయన్ను జడ్పీ చైర్‌పర్సన్‌తోపాటు సీఈవో రాంరెడ్డి సన్మానించారు. పరకాల, వర్ధన్నపేట, నెక్కొండ, దామెర మండలాల జడ్పీటీసీలు సిలువేరు మొగిలి, మార్గం భిక్షపతి, లావుడ్య సరోజన, జీ కల్పన, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వాటిల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఎస్సారెస్పీ మొదటి, రెండో దశ పరిధిలో సరిపడా నీరు నిల్వ లేనందున ప్రస్తుత యాసంగి సీజన్‌లో పూర్తి ఆయకట్టుకు సాగునీరు ఇచ్చే అవకాశం లేదని నీటిపారుదల శాఖ అధికారులు చెప్పారు. 50 టీఎంసీలు అవసరం ఉండగా 30టీఎంసీలు మాత్రమే నిల్వ ఉందని, దీంతో ఆయకట్టులో ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనేది కొద్దిరోజుల్లో తేలనున్నట్లు చెప్పారు. జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఏటా యాసంగి ఎస్సారెస్పీ మొదటి, రెండోదశ పరిధిలోని పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చిందని గుర్తు చేశారు. వర్ధన్నపేట మండలంలో ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు పర్యవేక్షిస్తున్న రెండు వంతెనల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని జడ్పీటీసీ భిక్షపతి తెలిపారు. పరకాల మండలంలో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వెంకటాపురం మీదుగా హైబోతుపల్లి వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను అర్ధంతరంగా నిలిపివేయడంపై ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని జడ్పీటీసీ మొగిలి అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని జడ్పీ చైర్‌పర్సన్ అధికారులను ఆదేశించారు. సంగెం మండలంలోని గవిచర్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు ఎన్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నయీంనగర్ : హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.

రూర్బన్ పథకం పనులను వెంటనే పూర్తిచేయాలి

వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పీ ప్రావీణ్య

ఖిలావరంగల్, డిసెంబర్ 19 : రూర్బన్ పథకం పనులను వెంటనే పూర్తిచేయాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో రూర్బన్ పథకం కింద చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద పర్వతగిరి క్లస్టర్‌లో రూ.30కోట్లతో 95 పనులు చేపట్టగా రూ.3.92కోట్ల వ్యయంతో 26 పూర్తయినట్లు చెప్పారు. 35 అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇంకా 34 పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. డీఆర్డీవో సంపత్‌రావు, డీఏవో ఉషాదయాళ్, డీఈవో వాసంతి, ఇరిగేషన్ ఈఈ రాజు, ఈఈ ఈడబ్ల్యూ కుమార్, ఈఈ పీఆర్ ఇజ్జగిరి, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటరు నమోదుపై జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఏఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీవో వాసుచంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

'ఆటో డ్రైవర్లకు ప్రభుత్వమే న్యాయం చేయాలి'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఉపాధి కోల్పోతున్న తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని ఆటో డ్రైవర్ల జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవర మల్లేశ్, జిల్లా సలహాదారు చిర్ర రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో జేఏసీ సమావేశం హనుమకొండ జిల్లా కన్వీనర్ మామిడాల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తమ ఆదాయానికి గండి కొట్టిందని, ఆటో డ్రైవర్ల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో జేఏసీ ఉమ్మడి జిల్లా నేతలు పసుల యాదగిరి, ఎండీ అంకుషావళి, పిట్ట ప్రకాశ్, గుండా రమేశ్, వేల్పుల సాంబమూర్తి, కస్తూరి రవి, పల్లె భూపాల్, బండి లింగయ్య, ఓరుగంటి సదానందం, కందికొండ పరశురాం, మేకల ప్రభాకర్, షకీల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

కృష్ణ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ధర్మారెడ్డి

పరకాల, డిసెంబర్ 19 : మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు కంచె కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పల్లెబోయిన సారమ్మ, మార్క భిక్షపతి కుటుంబాలను పరామర్శించారు. మండలాధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

న్యూశాయంపేట, డిసెంబర్ 19 : అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. 31వ డివిజన్ హంటర్‌రోడ్‌లోని జూపార్కు ఎదురుగా ఉన్న గుట్ట ఆవరణలో నిర్మించిన రేకుల షెడ్లను తహసీల్దార్ విజయ్‌కుమార్, సుబేదారి సీఐ షుకూర్, మున్సిపల్ అధికారుల సమక్షంలో డీఆర్ఎఫ్ సిబ్బంది మంగళవారం కూల్చివేశారు. 964 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు వేసుకున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో వచ్చి కూల్చివేశామని తహసీల్దార్ తెలిపారు. గతంలోనే 'కుడా'కు ఈ భూమిని అప్పగించామని చెప్పారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

- భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు
- గవిచర్లలో బంధువు అంత్యక్రియలకు వచ్చి వెళ్తుండగా ఘటన

రమ(ఫైల్)

సంగెం, డిసెంబర్ 19 : ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతిచెందగా, భర్తకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్వతగిరి మండలం గోపనప